# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

# NEWS LETTER

For Private Circulation only September 2014

ప్రపంచ వ్యాప్తంగా విస్తరించియున్న డియర్ తెలుగు క్రైస్తవ మిత్రులారా,

పరిశుద్ధుడైన యేసుక్రీస్తు నామంలో మీకు శుభాలు. మీరంతా క్షేమమేననీ, మీ కుటుంబాలూ, సంఘాలూ, సహవాసాలూ, పరిచర్యలూ దైవానుగ్రహంతో వృద్ధి చెందుతూన్నాయనీ భావిస్తూన్నా. ప్రార్ధిస్తూన్నా. గతంలో మీరు చూసిన న్యూస్ లెటర్స్ కు జూలై – ఆగస్టు న్యూస్ లెటర్ కి తేడా గమనించి వుంటారు. మీ కోసం కొత్త తరహాలో ముస్తాబైన యీ పత్రిక మరింత న్యూస్ కవరేజ్ మీకందించాలని, మీరు చదవాలనిపించేదిగా వుండాలని మా ఆశ.

జిటిసియం పరిచర్యల కొరకూ, వ్యవస్థాపక త్రయం రెవ. డా. లివింగ్‌స్టన్ గద్దె, డా. డేవిడ్ చిగురుపాటి, డా. జోసఫ్ పాతూరి గార్ల కొరకూ, నా కొరకూ, బోర్డ్ మెంబర్ల కొరకూ మీరు చేస్తోన్న ప్రార్ధనలను బట్టి, ప్రోత్సాహాన్ని బట్టి మీకు మా వందనాలు. రెవ.డా. లివింగ్‌స్టన్ గద్దె గారు తమ అమెరికా యాత్ర ముగించుకొని క్షేమంగా కువైట్ చేరుకొన్నారు. డా.పాతూరి గారు అనేక దేశాల్లో తిరుగుతూ ప్రస్తుతం బాల్కన్ దేశాల్లో పరిచర్యలో వున్నారు. నేను కూడా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా రాష్ట్రాల్లోనూ, అండమాన్ & నికోబార్ దీవుల్లోనూ ప్రయాణం చేసి క్షేమంగా గృహాన్ని చేరుకొన్నాను. తన హస్తాల్లో భద్రపరచిన దేవునికీ, ప్రార్ధించిన మీకూ మా కృతజ్ఞతలు.

ప్రభువు కృపలో అక్టోబర్ 3–5 తేదీల్లో గల్ఫ్ రీజనల్ కాన్ఫరెన్స్ షార్జా దేశం లోనూ, 10,11 తేదీల్లో అండమాన్ & నికోబార్ ఐలెండ్స్ రీజనల్ కాన్ఫరెన్స్ పోర్ట్ బ్లెయిర్ లోనూ ఏర్పాటు చేస్తూన్నాము. ప్రార్ధించండి. అక్టోబర్ 18వ తేదీ గుంటూరులో శ్రీమతి గద్దె సుధా లివింగ్‌స్టన్ ఛారిటబుల్ ట్రస్ట్ భవనానికి, జిటిసియం భవన సముదాయానికి పునాది రాళ్ళు వేయబోతూన్నాం. ఈ ప్రాజెక్టులు దేవుని మహిమ కొరకూ, ప్రపంచ వ్యాప్త తెలుగు క్రైస్తవ సంఘ దీవెన కొరకూ జరగాలని ప్రార్ధించమనవి. **-రూఫస్**

## ఈ మాసం గ్రాసం

*"కొందరు యూదయ నుండి వచ్చి - మీరు మోషే నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేరని సహోదరులకు బోధించిరి" అ.కా15:1.*

నేని మధ్య కారులో ప్రయాణం చేస్తూ బస్సు కొరకు వేచియున్న ఒక అపరిచిత వ్యక్తికి లిఫ్ట్ ఇచ్చాను. నా కారులో స్థలం ఉంది గనుక నేనే కారు ఆపి ఆ వ్యక్తిని ఎక్కించుకొన్నాను. ఇది నిత్యం నా జీవన విధానంలో జరిగే పరిచర్యయే. నాతో వున్న వారితో ప్రభువును గూర్చి మాట్లాడుతూ వున్నాను. కొంతసేపటికి వెనుక కూర్చున్న వ్యక్తి మా సంభాషణ సాంతం ఆలకించి తనూ మాట్లాడ్డం ప్రారంభించాడు. తనూ ఒక క్రైస్తవుడనేనని పరిచయం చేసుకొన్నాడు. చాలాకాలంగా తన మనసులో ఒక సందేహం ఉందనీ అది అప్పటివరకూ నివృత్తి చేసుకోలేదనీ చెప్పాడు. ఇంతకీ ఆ సందేహం ఏమంటే – " అసలు దేవుడు, సృష్టికర్త, సర్వాన్ని పాలిస్తూన్న వాడూ యెహోవా దేవుడే కదా! మరి మనం కుమారుడైన యేసుక్రీస్తుకు ఇంపార్టెన్స్ నిచ్చి యెహోవా దేవుని యెందుకు నెగ్లెక్ట్ చేస్తూన్నాం" అని.

మీకీ సందేహం ఎంత కాలంగా మనసులో వుందని ప్రశ్నించాను. మూడేళ్లగా ఆలోచిస్తున్నానని చెప్పాడు. మరి ఎవరూ మీ సందేహం తీర్చలేదా అని అడిగా. ఎవరితోనూ పంచుకోలేదని జవాబిచ్చాడు. మరి ఇప్పుడు మీ ప్రశ్న నాకు అర్ధమైందని మీకు తెలుసా అని అడిగాను. తెలుసన్నాడు. దానికి నా సమాధానం: మీలో మూడేళ్ళుగా వున్నా సందేహం ఎవరికీ తెలియలేదు. ఇప్పుడు నోరు తెరచి నాతో వాక్య రూపంలో పంచుకొన్నారు గనుక నాకు మీ మనస్సు అర్ధమైంది. అలానే దేవాది దేవుడైనవాడు తన లోకంలో అనగా మానవునికి కనిపించకుండా పరలోకంలో అదృశ్యునిగా వుంటే మానవుడు తనను ఎన్నటకీ అర్ధం చేసుకోలేడు గనుకనే మానవ రూపంలో తననుతాను కనపరచు కొన్నాడు. ఇందుకు సంబంధించిన వాక్యాలు జ్ఞాపకం చేస్తూ అందుచేత యెహోవా దేవుడు వేరనీ, యేసుక్రీస్తు వేరనీ భావించడానికి వీలులేదు. మీ మనసులో భావం వాక్యరూపంలో ఎలా నాకు అర్ధమయ్యే రీతిలో వ్యక్తీకరించారో అలానే యెహోవా దేవుడు తనను తాను మనకర్ధమయ్యే మాట గానూ, మనిషి గానూ వ్యక్తపరచుకొన్నాడు. అందుకే దేవుణ్ణి యేసుక్రీస్తులో మాత్రమే అర్ధం చేసుకోగలం. మనం దేవాది దేవుడైన యెహోవాను యేసుక్రీస్తుగా ఎరుగ గలిగిన కృపను పొందామనీ, మరి కొన్ని ఉపమానాలతోనూ అతనికి అర్ధమయేలా చెప్పాను. చాలా ఆనందించాడు. మబ్బు వీడిపోయిందని చెప్పాడు. దేవునికి స్తోత్రం.

ఈలాంటి సందేహాలు మనకే పుట్టవచ్చు; లేదా క్రైస్తవేతరులకు రక్షణ సువార్త చెప్పడం చేతకాని వారు సంఘాలకు వెళ్ళే

క్రైస్తవులను తప్పు దారి పట్టించడానికి సాతాను కుట్రకు బలైపోయిన వారు ఇంటింటికి తిరిగి చెప్పే తప్పుడు బోధయినా కావచ్చు.

సంఘం పుట్టిన నాటి నుండి భ్రమపర్చు ఆత్మ నిరవధికంగా పనిచేస్తూనే వున్నాడు. యెరూషలేము సంఘం ఒక కౌన్సెలింగ్ టీమ్‌ని అంతియోకయకు పంపింది.(అ॥కా. 15వ అధ్యాయం) సందేహం తీరింది. విశ్వాసులలో వాక్యపరమైన అనుమానాలు తీరాలంటే, ఆత్మీయ జీవితంలో ఎదగాలంటే ప్రార్థనా పూర్వకంగా వాక్యం అధ్యయనం చేస్తే తప్పుడు బోధలకు బలికాకుండా తమ విశ్వాసాన్ని కాపాడుకోగలరు. బైబిలు రోజుకో అధ్యాయాన్నో, ప్రసంగం కోసం మాత్రమేననో చదివితే అర్థం కాదు. దేవుని వాక్యం మానవ జ్ఞానంతో అర్థం కాదు. పరిశుద్ధాత్ముడు బోధించాలి. మన సంఘాల్లో వారానికోమారు బైబిల్ స్టడీ ప్రోగ్రామ్స్ కావాలి. సేవకులూ, విశ్వాసులూ ఈ ప్రయత్నం చేస్తే మన ఆత్మీయ జీవితాలూ, మన సంఘాలూ ఆరోగ్యవంతంగా వుంటాయి. ఆ విధంగా ప్రభువు సహాయం కోసం వేడుకొందాం.

## స్తుతి అంశాలు

1. మన జిటిసియం నాయకుల పరిచర్యలలోనూ, ప్రయాణాల్లోనూ తోడై యుండి నడిపించిన దేవునికి స్తోత్రాలు.
2. అనేక ప్రోగ్రామ్స్‌కు సంబంధించిన గ్రౌండ్ వర్క్ చేయడానికీ, క్రొత్త బుక్స్ సేకరించడానికీ ప్రభువు సహాయం చేశారు.

## ప్రార్థనాంశాలు

1. వచ్చే నెలలో షార్జాలో జరగబోయే జిటిసియం గల్ఫ్ రీజనల్ కాన్ఫరెన్స్, పోర్ట్ బ్లెయిర్ లో జరిగే రీజనల్ కాన్ఫరెన్స్ ఏదో ఒక కార్యక్రమం జరగాలనే అలవాటుతో ఏర్పాటు చేసింది కాదు. ఆత్మీయ దీవెనల వర్షం కురవక పోతే ప్రయత్నాలూ, ప్రయాసలూ, ఆర్థిక వనరులూ వృథాగా ఖర్చయి పోతాయనీ; మెప్పుల కొరకూ, గొప్పల కొరకూ ఆశిస్తే ఆశీర్వాదాలు హరించుకు పోతాయనీ మనమెరిగిన వాస్తవమే. అందుకే అందరి ప్రార్థనలూ ఆశిస్తూన్నాం.
2. “ఒకని జన్మ దినము కంటే మరణ దినమే మేలు” (ప్రసంగి 7:1) అని దైవ వాక్యం చెబుతోంది. అక్టోబర్ 18 వ తేదిన గుంటూరులో శ్రీమతి గద్దె సుధా లివింగ్‌స్టన్ ఛారిటబుల్ ట్రస్ట్ భవనానికీ, జిటిసియం భవన సముదాయానికీ పునాది రాళ్ళు వేయబోతూన్నాం. ఫౌండేషన్ స్టోన్స్ వేయడం కేవలం మొదటి మెట్టు మాత్రమే. ఆ కార్యక్రమం దైవానుగ్రహంతో జరిగి దర్శనం నెరవేరినపుడే దేవునికి మహిమ గనుక ప్రారంభిస్తోన్న కార్యం అతిత్వరలోనే నెరవేరి దేవుని నామం మహిమ పరచబడాలని ప్రార్థించ మనవి.
3. ఈ రెండు భవనాల నిర్మాణానికి సుమారు ఐదారు కోట్ల రూపాయలు కావాలి. మీ భాగస్వామ్యాన్ని కోరుతున్నాం. మీరెలా సహకరించగలరో త్వరలోనే తెలియజేస్తాం.
4. ఈ నెల 10,11 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట, నాగర్‌కర్నూల్ పట్టణాల్లో జరిగే “ఆరోగ్యవంతమైన సంఘం” సెమినార్స్ కొరకు ప్రార్థించండి.

### రచయితలకు ఆహ్వానం

జిటిసియంకు సంబంధించిన వారు అనగా ఏ ఒక్క జిటిసియం ప్రోగ్రామ్ లోనైనా పాల్గొన్న వారు “ఆరోగ్యవంతమైన సంఘం”అనే అంశం మీద మీ క్లుప్త వ్యాసాలూ, జిటిసియం కార్యక్రమాల ద్వారా మీరు పొందిన వాస్తవ అనుభవాలూ కాగితం పై రాసి మీ ఫోటోతో సహ మాకు పంపొచ్చు. ప్రచురణకర్హమైన ప్రతి వ్యాసాన్నీ ప్రచురిస్తాం.

### జిటిసియం గెస్ట్ రూమ్

వివిధ ప్రాంతాల నుండి విజయవాడ నగరానికి వచ్చే దైవసేవకులు, క్రైస్తవ నాయకులు మరియు విశ్వాసులు బసచేయుటకు జిటిసియం ఆఫీసు నందు అన్నీ సౌకర్యాలతో కూడిన గెస్ట్‌రూమ్ సిద్ధంగా ఉంది. డబుల్ ఆక్యుపెన్సీ రూమ్ కేవలం రూ. 1000/- దినసరి అద్దెతో లభ్యమౌతుంది. ఈ సదావకాశాన్ని ఉపయోగించు కోగలరు. మరిన్ని వివరాలకు జిటిసియం మేనేజర్‌ను సంప్రదించండి.

### శుభవార్త

జిటిసియం జరిపే డబ్ల్యుటిసిఎస్ (వర్ల్డ్ తెలుగు క్రిస్టియన్ సమిట్) దేవుని చిత్తమైతే 2015 లో జెరూసలెం లో జరపాలని నిర్ణయించాం. అనేకమంది తెలుగు క్రైస్తవులు ఈ సదవకాశం వినియోగించుకొంటారని మా ఆశ. మన ప్రియుడైన యేసు మానవునిగా సంచరించి అనేక కూటాలు జరిపి అద్భుతాలు చేసిన నగరంలో, ప్రభువు తిరిగి వచ్చునపుడు తన రాజధానిగా చేసుకొని వెయ్యేళ్ళు పరిపాలన సాగించే నగరంలో ఈ చారిత్రిక సమావేశం జరపాలని మా కాంక్ష. మీ ప్రార్థనా, సహవాస సహకారం కొరకు ఎదురుచూస్తూన్నాం. తేదీలు, కార్యక్రమం విపులంగా తెలియజేయడానికి ప్రయత్నిస్తూన్నాం. ఈ కార్యక్రమంలో మన కాన్ఫరెన్స్‌తో పాటు హోలీ లేండ్ టూర్ కూడా ఉంటుందని మీకు తెలియజేయడానికి సంతోషిస్తోన్నాం.

# జి.టి.సి.యం. ద్వారా లభ్యమగుచున్న పుస్తకాలు




## ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు
## కవుల చరిత్ర, కీర్తనల సందేశము

**పురుషోత్తము చౌదరి నుండి ఆచార్య ఏ.బి. మాసిలామణి వరకు**

**(29 మంది కవుల చరిత్ర)**

రచన : రెవ. డా. దాస్ బాబు

ఆంధ్ర క్రైస్తవ పాఠక లోకానికి అపూర్వ కానుక

జి.టి.సి.యం. ప్రచురణ

320 పేజీలు - పేపర్ బ్యాక్

విడిప్రతి రూ. 125.00

బుక్ షాప్ డిస్కౌంట్ 30% (25 పుస్తకాలు, ఆపైన)

ఇండివిడ్యువల్స్ డిస్కౌంట్ 15% (10 పుస్తకాలు, ఆపైన)




పేజీలు : 120
ముఖ వెల : రూ. 40.00,
జి.టి.సి.యం. మీకు అందజేస్తోన్న
వెల విడిప్రతి రూ. 30.00
బల్క్ఆర్డర్ (పది ఆపైన) రూ. 25.00




పేజీలు: 1550
పుస్తక వెల 275.00
(విడి ప్రతి)
బల్క్ఆర్డర్ (పది ఆపైన)
రూ. 225.00




పేజీలు: 56
పుస్తక వెల 30.00
బుక్ షాప్ డిస్కౌంట్ 30%
(25 పుస్తకాలు, ఆపైన)
ఇండివిడ్యువల్స్ డిస్కౌంట్
15% (10 పుస్తకాలు, ఆపైన)




పేజీలు: 55
పుస్తక వెల 25.00
బుక్ షాప్ డిస్కౌంట్ 30%
(25 పుస్తకాలు, ఆపైన)
ఇండివిడ్యువల్స్ డిస్కౌంట్
15% (10 పుస్తకాలు, ఆపైన)

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.

క్రీస్తులో మీ సహదాసుడు **ప్రియనాథ్ రూఫస్,** ఎక్జిక్యూటివ్ డైరెక్టర్
ఫోన్ : 0949408413, 09397904895 ఇమెయిల్ : rufus1410@gmail.com
**జి.టి.సి.ఎం. అడ్రస్ :** 11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007. ఫోన్: 0866-2555687. మేనేజర్: 98660 83001

# జిటిసియం రీజనల్ కాన్ఫరెన్స్ (అండమాన్ & నికోబార్ ఐలెండ్స్) పోర్ట్ బ్లెయిర్ 2014

## (గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్ - 1999 నుండి)

"మనము కట్టుటకు పూనుకొందము రండి" నెహెమ్యా 2:18.

*ప్రపంచ వ్యాప్తంగా తెలుగు క్రైస్తవుల ఆత్మీయ అభ్యున్నతికి, సంఘ ఐక్యతకు సహకరిస్తోన్న ఏకైక సంస్థ.

*ఇప్పటి వరకు భారత దేశంలో 87 కార్యక్రమాలు, ప్రపంచ వ్యాప్తంగా 9 కార్యక్రమాల ద్వారా తెలుగు క్రైస్తవ సంఘాన్ని ప్రోత్సహించడానికి ప్రభువుచే వాడబడిన సంస్థ.

*అండమాన్ & నికోబార్ దీవులలోని తెలుగు సేవకులకూ, విశ్వాసులకూ అపూర్వ అవకాశం.

*మీరింతకు పూర్వం మీ దీవులలో పొందని ఆత్మీయానుభూతికి సిద్ధంకండి.

*రెండు రోజులు, ఐదు సెమినార్లు, రెండు జనరల్ సెషన్సు.

## అంశం: ఆరోగ్యవంతమైన సంఘం

ఎవరి కొరకు? పాస్టర్లకూ, సంఘ నాయకులకూ, సంఘ స్థాపనలో దేవుని ఉద్దేశ్యం గూర్చి తెలుసుకోవాలనే ఆసక్తి కలిగిన స్త్రీ పురుషులందరి కొరకు

| | | |
|---|---|---|
| **తేదీలు** | : | **10,11, అక్టోబర్ 2014** |
| **స్థలము** | : | **ఆంధ్రా అసోసియేషన్ హాల్, పోర్ట్ బ్లెయిర్** |
| **సమయం** | : | **ఉదయం8:00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు** |

**సెమినార్ సబ్జెక్ట్స్ & స్పీకర్స్ :**

మనము ఐక్యతను పరస్పర సహకార స్వభావమును కట్టుటకు పూనుకొందము రండి – రెవ.డా లివింగ్‌స్టన్ గద్దె, కువైట్, ఫౌండర్ ప్రెసిడెంట్, జిటిసియం.

మనము ఆత్మల కొరకైన ఆసక్తిని కట్టుటకు పూనుకొందము రండి– డా. డేవిడ్ చిగురుపాటి, యు.ఎస్.ఏ. పేట్రన్: జిటిసియం.

మనము బైబిల్ ట్రైనింగ్ కళాశాలలను కట్టుటకు పూనుకొందము రండి– రెవ.డా జోసఫ్ పాతూరి, యు.ఎస్.ఏ, పేట్రన్ & వైస్ ప్రెసిడెంట్, జిటిసియం.

మనము దైవిక నాయకత్వమును కట్టుటకు పూనుకొందము రండి– రెవ. సుధాకర్ మొండితోక, సెక్రటరీ&ట్రెజరర్: జిటిసియం

మనము దైవికమైన కుటుంబాలను కట్టుటకు పూనుకొందము రండి – రెవ.డా.జాన్ సోమయ్య, కువైట్, మెంబర్ & గల్ఫ్ కో–ఆర్డినేటర్: జిటిసియం.

మనము ఆరోగ్యవంతమైన సంఘములను కట్టుటకు పూనుకొందము రండి – రెవ. ప్రియనాథ్ రూఫస్, రాజమండ్రి – ఎక్సేక్యుటివ్ డైరెక్టర్: జిటిసియం.

| | | | |
|---|---|---|---|
| **రిజిస్ట్రేషన్ ఫీజు :** | పాస్టర్లకు | - | రూ. 100.00 |
| | పాస్టర్ల భార్యలకు | - | రూ. 100.00 |
| | ఇతరులకు | - | రూ. 250.00 |

***స్టడీ మెటీరియల్, ఉదయం బ్రేక్ ఫాస్ట్, మిడ్ మార్నింగ్ టీ & బిస్కట్స్, లంచ్, ఈవినింగ్ టీ & స్నాక్స్ ఉచితం***

### సావనీర్

కాన్ఫరెన్స్ సందర్భంగా ప్రచురించే సావనీర్ లో ప్రచురణార్థం మీ సంఘాలను గూర్చిన, పరిచర్యలను గూర్చిన ఎడ్వర్టైజ్మెంట్స్, మీ కుటుంబాల నుండి గ్రీటింగ్స్ కలర్ ఫోటోలతో సెప్టెంబర్ 20 లోగా అందచేయండి.

ప్రచురణకు టారిఫ్: ఫుల్ పేజ్ : రూ. 3000, హాఫ్ పేజ్ : రూ.1500, క్వార్టర్ పేజ్ : రూ.750

వివరములకు : డా. ఫ్రాన్సిస్ జేవియర్ , ఫోన్ : 09434264664

"నీవు అనేక సాక్షులయెదుట నావలన విని సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము" 2 తిమోతి 2:2

సంప్రదింపులకు : పాస్టర్. జార్జ్ ముల్లర్, పాస్టర్. దేవనంద్ కుమార్ –మరనాత ప్రేయర్ హౌస్,
అనార్కలి, పోస్ట్ బాక్స్ : 708, హెడ్ పోస్ట్, పోర్ట్ బ్లెయర్ 744102,
సెల్ : 09434274765, 09933219069 E-mail : georgemuller2013@gmail.com
జిటిసియం వివరాలకు : రెవ. ప్రియనాథ్ రూఫస్, ఎక్సేక్యుటివ్ డైరెక్టర్, రాజమండ్రి. ఫోన్ : 09494908413